తుఫాన్ షెల్టర్‌ను తనిఖీ చేసిన జెసి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు చీరలోని కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు మండలంలో ఏర్పాటుచేసిన తుఫాన్ షెల్టర్లు జాయింట్ కలెక్టర్ ఎం .వెంకటేశ్వర్లు ఉలవపాడు మండలం, జివిఆర్ కాలనీ, మన్నేటికోట(ఎస్టీ కాలనీలో)ఉన్న పాత తుఫాను షెల్టర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పునరావాస కేంద్రంలో ఉన్న వారితో మాట్లాడుతూ వసతులు సరిగ్గా ఉన్నాయా, భోజనము, మంచినీరు అందుతుందా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాథమిక చికిత్స కేంద్రం ఏర్పాటు చేసిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మూడు షిఫ్టులో సిబ్బంది ఉంటున్నారా తక్షణమే వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, మండల రెవెన్యూ అధికారిమన్నేటికోట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

సోమవారం 27 అక్టోబరు, 2025 — 4 పేజీలు

మోంతా తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు

సిద్ధంగా ఉన్నాం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :: బంగాళా ఖాతంలో ఏర్పడుతున్న 'మోంతా' తుఫాను నేపథ్యంలోదానిని ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయి ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. ఈ మేరకు మోంతా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు తీసుకున్న ముందస్తు చర్యలపై ఆదివారం కలెక్టర్ ఒక ప్రకటనలో వివరించారు. జిల్లాలో 9 తీర మండలాలు ఉండగా, వీటిలో 42 సెన్సిటివ్ గ్రామాలు, 166 హాబిటేషన్లు గుర్తించామన్నారు. తుఫాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం కల్పించేందుకు 144 రిలీఫ్ సెంటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు అక్టోబర్ 25నతహశీల్దార్లు,ఎంపీడీవోలు ఈ కేంద్రాలను పరిశీలించారని, అన్ని సెంటర్లు అక్టోబర్ 26 రాత్రి (ఆదివారం) 8 గంటలలోగా పూర్తిగా కార్యాచరణలోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు.అవసరమైతే రిలీఫ్ కేంద్రాలనుఉపయోగించుకుంటామని తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో 27 ప్రదేశాలు, రైల్వే మార్గాల్లో 16 ప్రదేశాలు వరదలకు లోనయ్యే అవకాశం ఉందని గుర్తించినట్లు చెప్పారు.377 చౌక దుకాణాలతో రిలీఫ్ సెంటర్లను అనుసంధానించి, అవసరమైన పిడిఎస్ బియ్యం సరఫరా దాదాపు పూర్తయిందని తెలిపారు.తుఫాన్ సమయంలో గర్భిణులు, పాలిచ్చే తల్లులు, వృద్ధులు సురక్షితంగా ఉండేందుకు ప్రత్యేకచర్యలుతీసుకున్నామని కలెక్టర్ చెప్పారు. వచ్చే వారం రోజుల్లో ప్రసవ తేదీ ఉన్న 312 మంది గర్భిణులను గుర్తించామని, అందులో 45 మంది అధిక ప్రమాద గర్భధారణ గలవారికి రవాణా సౌకర్యంతో ఆసుపత్రికి అనుసంధానం పూర్తి చేసినట్లు తెలిపారు.సెన్సిటివ్ ప్రాంతాల్లో కూరగాయలు అందుబాటులో ఉంచేందుకు 82 డీసెంట్రలైజ్డ్ రైతు బజార్లు ఏర్పాటు చేశామని,విజయ డెయిరీ ద్వారా పాలు సరఫరా నిరాటంకంగాకొనసాగుతుందని ఆయన చెప్పారు.తాగునీటి సరఫరా కు ఇబ్బందులు లేకుండా డీటీఆర్‌లు, కండక్టర్స్ లను డీసెంట్రలైజ్డ్ విధానంలో సిద్ధంగా ఉంచగా, 35 సీపీడబ్ల్యుఎస్ పథకాలకి బ్యాకప్ పవర్ ఏర్పాటు చేసినట్లు, 823 ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ పూర్తి చేశామని తెలిపారు. తాగునీటి సరఫరాకై 800 ఆర్వో ప్లాంట్లు సిద్ధంగా ఉన్నాయని, అలాగ్40 వేల నీటిక్యాన్లుసేకరించిఅందుబాటులో ఉంచామన్నారు.ప్రతి గ్రామంలో మురికినీటి నిల్వలు, వ్యాధులు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్, హైపోక్లోరైట్ ద్రావణం, చీపుర్లు అందుబాటులో ఉంచామని కలెక్టర్ పేర్కొన్నారు. సోమశిల, కండలేరు ప్రాజెక్టులలో నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోలను రియల్‌టైమ్‌లో మానిటర్ చేస్తున్నామని తెలిపారు. పెన్నా నది పరివాహక సమీప ప్రాంతాల్లో వరదలు ప్రభావం చూపే 40 సున్నిత ప్రదేశాలను గుర్తించి తాత్కాలిక మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని వివరించారు. బీఎస్‌ఎన్‌ఎల్, జియో,ఎయిర్ టెల్, సంస్థలతో సమావేశం నిర్వహించి, 2100 మొబైల్ టవర్స్‌కు పవర్ బ్యాకప్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. నెల్లూరులో ఒక ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం, కావలిలో ఒక ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని సిద్ధంగా ఉంచామని, అవసరమైతే వారి సేవలను వినియోంచుకుంటామని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు.

నేడు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు సెలవు:కలెక్టర్

బంగాళాఖాతంలో ఏర్పడుతున్న 'మోంతా' తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ నెల 27నసోమవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకుసెలవు. ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

తుఫాన్ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి:మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు. ఆదివారం సంగం మండల కేంద్రంలో మంత్రి తుఫాన్ హెచ్చరికలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పెన్నా నది పరివాహక మండలాలైన చేజర్ల, అనంతసాగరం, సంగం మండలాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బీరాపేరు, బొగ్గేరు, పెన్నా నది సమీప మండలాల గ్రామాల్లోని సచివాలయాల్లో ముందస్తుగా రేషన్ సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఎటువంటి ముప్పునైన ఎదుర్కొనేందుకు రెవెన్యూ, పోలీసు యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో కూడా వీఆర్వోలు అందుబాటులో ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని ఆర్డీవోను ఆదేశించారు. రాకపోకలు స్తంభించే వీర్ల గుడిపాడు గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ముందస్తుగా బోట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని ప్రిన్సిపాల్స్ కు సూచించారు అన్ని ప్రభుత్వ వైద్యశాలలు, ఆత్మకూరుజిల్లా ఆస్పత్రిలో వైద్యులందరూ అందు బాటులో ఉండాలి. అత్యవసం మందులను సిద్ధం చేసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. అన్ని చెరువులు, వాగుల వద్ద పరిస్థితిని ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ ఇరిగేషన్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టా లన్నారు. రెవెన్యూ, పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని ఆర్డిఓ, డిఎస్పికి సూచించారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. ప్రజలందరికీ ప్రభుత్వం అండ గా ఉంటుందనే భరోసాను అధికార యంత్రాంగం కల్పించాలని సూచించారు.

నవంబరులో కార్తీకమాస లక్ష దీపోత్సవం: వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వైభవోపేతంగా జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి అంకురార్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆదివారం ఉదయం వి ఆర్ సి మైదానంలో గుంజ ప్రతిష్టాపన, బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భూమి పూజ చేసిన విపిఆర్ దంపతులు.. అనంతరం గుంజును ప్రతిష్టించి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. అనంతరం కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది వి ఆర్ సి మైదానంలో నవంబర్ 6, 7, 8 తేదీల్లో కార్తీకమాస లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనునట్లు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఏడాది పదో సంవత్సరం పూర్తి చేసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్తీక మాసం అంటేనే హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసమని, శివుడికి, మహావిష్ణువుకు అత్యంత ఇష్ట మన్నారు. కార్తీక మాసం ఫలాలను ప్రజలందరికీ చేర్చాలనే మంచి ఉద్దేశంతో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా ప్రజలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 6వ తేదీ ఉదయం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమవుతుందని, అదే రోజు సాయంత్రం ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం ఉంటుందన్నారు. 2 వ రోజు సచ్చిదానంద సరస్వతి మాహా స్వామి వారి అనుగ్రహ భాషణం, 3 వ రోజు శ్రీ రామానంద భారతి స్వాముల వారి అనుగ్రహ భాషణంతో పాటు శివపార్వతుల కళ్యాణ మహెూత్సవంతో కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు. కార్తీక మాస లక్ష దీపోత్సవంలో ఏటా ఒక శివాలయము, ఒక మహావిష్ణువు ఆలయ నమూనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ ఏడాది ద్వారకాలో వెలసిన నాగేశ్వర జ్యోతిర్లింగ ఆలయ నమూనాను, అలాగే పండరీనాథ్ ఆలయ నమూనాను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. భక్తులు ఒక ఆధ్యాత్మిక సంతృప్తితో ఇక్కడ కార్తీక దీపాలు వెలిగించి స్వామివార్లను దర్శనం చేసుకుని వెళ్లాలన్నదే తమ ఆకాంక్ష అని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భగవంతుడి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్తీకమాస లక్ష దీపోత్సవ నిర్వాహకులు భాస్కర్ శర్మ, ప్రభాకర్ రావు, సునీల్ కుమార్, విజయ సారథి, టిడిపి నాయకులు వంశీ కృష్ణారెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, గుడి హరి రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తం: ఆర్డీవో

విశాలాంధ్ర-ఆత్మకూరు : రానున్న ముంథా తుఫాన్ కు గాను రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్డీవో పావని మరియు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అన్ని గ్రామాలను పర్యవేక్షించారు. ఆర్డిఓ పావని ట్రాక్టర్‌పై వెళ్లి వీర్లగుడిపాడు గ్రామాన్నికి వెళ్లి వాగులు,వంకలను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడి వారికి అవసరమైన సహకారాలను అందించమని ఎమ్మార్వో కు విన్నవించారు.గ్రామస్తులకు బియ్యం సరుకులు అవసరమైన ఆరోగ్యానికి సంబందించిన,

గిరిజనుల ఇళ్ల నిర్మాణానికి సర్వే

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం బద్దెవోలు పంచాయతీ పల్లిపాలెంలో ఇటీవల జిల్లా కలెక్టర్ గిరిజన ఇండ్లను పరిశీలించి ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. దీంతో మనుబోలు హౌసింగ్ అధికారులు శరత్ కుమార్ గిరిజన కాలనీని ఆదివారం సందర్శించి 52 ఇల్లు సర్వే చేశారు. గిరిజన ఇళ్ల నిర్మాణాన్ని శానంపూడి సురేందర్ రెడ్డి బద్దెవోలు మాజీ ఉప సర్పంచ్ తిన్నెలపూడి మధుసూదన్ రావు, జిల్లా కలెక్టర్ దృష్టికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి కు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు విందు భోజనం

విశాలాంధ్ర-కావలి: ఆదివారం కావలి పట్టణం కర్నాటి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ కర్నాటి రోహిత్ - డాక్టర్ కర్నాటి.నాగభార్గవి దంపతుల కుమార్తె చిన్నారి కర్నాటి. అనూరాధ వాసుకి మూడవ పుట్టినరోజు సందర్భంగా కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కర్నాటి రోహిత్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం సంయుక్త సేవా సంస్థ సభ్యులుగా చేరి పేదలకు సేవలు అందిస్తూ ఉన్నామని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, చిన్నారికి ఆ భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ ఉన్నామని తెలిపారు.

మొంథా తుఫానుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు డివిజన్ పరిధిలో అందరి గ్రామ ప్రజలకు తెలియపరచడం ఏమనగా మొంథా తుఫాను ప్రభావం కారణంగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విపత్తు నిర్వహణ శాఖ వారు తెలిపి ఉన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు, 75సం వయస్సు పైబడిన వారు, గర్భిణీలు, చిన్న పిల్లలు అందరు ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే ప్రభుత్వ అధికారులుకు తెలియపరచవలసినది గా కోరుచున్నాము. అందుకు గాను కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిఉన్నారు. ఆ నెంబర్ కు ఏ సమయంలో ఐన కాల్ లేదా వాట్సప్ మెసేజ్ ద్వార పంపవలసినదిగా కోరుచున్నాము. కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7601002776 ఏదైనా సమస్య తలెత్తితే ఈ నెంబర్కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చును 24గంటలు అందుబాటులో ఉండును.

రక్తదాన శిబిరం 108 మంది రక్తదానం

విశాలాంధ్ర-కావలి: స్వచ్ఛంద రక్తదానం మానవత్వానికి ప్రతీక అని కలాం ట్రస్ట్ అధ్యక్షులు పేరూరి వెంకట సాయితేజ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో కలాం ట్రస్ట్ మరియు సర్వ్ విత్ లవ్ ఇండియా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 108 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సాయితేజ మాట్లాడుతూ, గత వారం రోజులు సామాజిక మధ్యమాల ద్వారా తాము చేసిన విజ్ఞప్తిని మన్నించి, అత్యధిక సంఖ్యలో పట్టణ యువకులు రక్తదానం చేసారని అన్నారు. రోడ్డు ప్రమాద బాధితులు, ప్రసవించే తల్లులు, వివిధ రోగ పీడితులు, తలసేమియా బాధిత చిన్నారులకు సకాలంలో రక్తం అందకపోతే వారి ప్రాణాలకు ముప్పు ఉంటుందని, అందువలన రక్తకేంద్రాలలో రక్తనిల్వలు ఎల్లప్పుడూ పుష్కలంగా ఉంచవలసిన బాధ్యత యువతదే అని అన్నారు. ఈ మహత్తర సేవా కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు, శిబిర నిర్వహణకు సహకరించిన వాలంటీర్లు, సంస్థ సభ్యులకు మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందించి, అభినందించారు.

గుజ్జుల ఈశ్వరయ్యకి అభినందనలు

విశాలాంధ్ర- నెల్లూరు : భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్య కి సిపిఐ నెల్లూరు జిల్లా సమితి సహాయ కార్యదర్శి నందిపోగు రమణయ్య,జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు లీలా మోహన్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి విజయకుమార్, సిపిఐ నెల్లూరు రూరల్ మండలం కార్యదర్శి ఆదినారాయణ, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు నాగేంద్ర సునీల్,తల్లు శీనయ్య తదితరులువిజయవాడ సిపిఐఆఫీస్ లో ఆదివారం కలిసి అభినందనలు తెలియజేసి రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సత్కరించారు

ఆలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నాం: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు ఆలయాల రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఆధ్యాత్మికత, ధార్మిక చింతన, సనాతన ధర్మ పరిరక్షణకు చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. అనుముసముద్రంపేట మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయం భూమి పూజ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రిఆనంప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. తొలుత 51 లక్షల జల్జీవన్ మిషన్నిధులతోనిర్మించనున్న వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేశారు. 31లక్షలతో సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు.అనంతరం భక్తులందరితో కలసి రూ. 1.50 కోట్ల తో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు తనపైనమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్క ఆలయానికి రూ. 5 లక్షలు చొప్పున ఆత్మకూరు నియోజకవర్గంలో 77 గ్రామాలకు రూ. 3.85 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 17 ఆలయాల పునర్నిర్మాణ పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 59 ఆలయాలకు ధూప దీప నైవేద్యం కింద ప్రతి ఆలయానికి రూ. 10వేలు ఆలయ అర్చకుని ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు. టిటిడి శ్రీవాణి నిధులతో గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు.

అడవుల్లో, కొండల్లో ఉన్న ఆలయాలను కాపాడుకుంటున్నాం :

అడవుల్లో, కొండల్లో ఉన్న ఆలయాలను కూడా కాపాడుకోవాలని లక్ష్యంతో ఆ ఆలయాల అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. శ్రీశైలం అడవుల్లో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కమలాపురం నియోజకవర్గంలోని పుష్పగిరి వద్ద పెన్నా నది ఒడ్డున ఉన్న ఎంతో విశిష్టత గల శివ కేశవుల ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. కొండల్లో ఇప్పటివరకు చెంచులు, గిరిజనులు ఆలయాలను కాపాడుకుంటూ వచ్చారని, ఇకనుంచి ప్రభుత్వమే ఆ ఆలయాల బాధ్యతను కూడా తీసుకుంటుందని మంత్రి ఆనం స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ సనాతన ధర్మాన్ని కాపాడటానికి, హిందు మత పరిరక్షణకు, ఆధ్యాత్మికత, భగవంతుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులుపాల్గొన్నారు.

రైతు గోడు చంద్రబాబుకు పట్టదా: కాకాణి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నాలుగైదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతులు అల్లాడిపోతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, పంటలు నీట మునిగి మొలకెత్తినా ఎన్యుమరేషన్ చేయడం లేదని నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మోంథా తుపాన్ ముంచుకొస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేయడం లేదని, అసలీ రాష్ట్రంలో వ్యవసాయశాఖ మంత్రి ఉన్నాడా అనే అనుమానాలు రైతులు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చంద్రబాబు పాలన చూస్తే రైతులపై పగ సాధిస్తున్నట్టుగా ఉందని, ఆయన ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అతివృష్టి అనావృష్టితో రైతులు నష్టపోవాల్సిందేనని మరోసారి నిరూపితం అయిందని కాకాణి స్పష్టం చేశారు. అధికారుల వద్ద ఉన్న లెక్కల ప్రకారం రైతుల దగ్గర 7 లక్షల టన్నుల ధాన్యం ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేసింది కేవలం 10,800 టన్నులు మాత్రమే. రైతుల దగ్గర కనీసం ఒకటిన్నర శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 11 లక్షల ఎకరాల్లో సాగైతే ఒక్క కర్నూలు జిల్లాల్లోనే 5.55 లక్షల ఎకరాల్లో సాగైంది. అధికారుల లెక్కల ప్రకారమే 50వేల ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతింది. గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా 1.50 లక్షల ఎకరాల్లో పంట ముంపుబారిన పడినట్టు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో 2.50 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిందని తెలుస్తోంది. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం ఖచ్చితంగా ప్రభుత్వం చేసిన హత్యగానే భావించాలి. ఒక యువకుడు బెల్ట్ షాపులో నకిలీ మద్యం తాగి డివైడర్‌ను గుద్దుకుని రోడ్డుపై పడి చనిపోతే, ఆ బైకును ఢీకొని ట్రావెల్స్ బస్సుకు మంటలంటుకుని ఘోరప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 20 మందికి పైగా చనిపోయారు. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లా ఉదయగిరి వాసులు చనిపోయారు. వారి కుటుంబానికినా సానుభూతిని ప్రకటిస్తున్నా. అయితే ఈ బస్సు ప్రమాదం జరిగిన తీరును చూస్తే గగుర్పొడిచే నిజాలు వెలుగుచూస్తున్నాయి. మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కూడా తెలుగుదేశం నాయకుల జేబుల్లోకి చేరుతోంది. కర్నూలు బస్సు ప్రమాదాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం ఒక గుణపాఠంగా భావించి బెల్ట్ షాపులను రద్దు చేయాలి.

టిడిపి నాయకుడు మృతి



విశాలాంధ్ర- ముత్తుకూరు: తెలుగుదేశం పార్టీ బ్రహ్మదేవం పంచాయితీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడంపల్లి శివకుమార్ ఆదివారం హఠాన్మరణం చెందాడని, టిడిపి తిరుపతి పార్లమెంట్ గౌరవాధ్యక్షులు, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివకుమార్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి పార్టీకి సేవలందించారన్నారు. కొత్తపల్లి కుటుంబం తరుపున తెలుగుదేశం పార్టీ పరంగా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని తెలిపారు.

అధికారులు అప్రమత్తం

(మొదటి పేజి తరువాయి) మందులను ఏర్పాటు చేశామని,మీకేమి అవసరమైన మాకు వెంటనే తెలియజేయాలని ఆమె అన్నారు.అలాగే బీరాపేరు వాగును మరియు సంగం మండల కేంద్రంలోని పెన్నా నది ప్రవాహాన్ని, సంగం బ్యారేజ్ ప్రాంతాన్ని ఆర్డీఓ పరిశీలించారు. తుఫాన్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి అవసరమైతే పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ పర్యవేక్షణలో ఆర్డీవో పావని, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, సంగం ఎమ్మార్వో సోమల నాయక్, ఆత్మకూరు సిఐ గంగాధర్, సంగం సీఐ వేమారెడ్డి, రెవెన్యూ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తీరంలో అప్రమత్తం

విశాలాంధ్ర-కావలి: మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కావలి మండలం తుమ్మలపెంట తీరంలో అధికారుల ఉత్తర్వులు మేరకు మెరైన్ ఎస్సై జానికి రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మెరైన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. మత్స్యకా రులను, పర్యాటకలను సము ద్రం వద్దకు రానివ్వకుండా గట్టి చర్యలు చేపట్టారు. రాకపోకలను నిషేధిస్తూ భారీకేడ్లు పెట్టి ప్రజలు 27,28 తేదిలలో ఎవరూ రాకుడదని తాడ్లు కట్టి అక్కడే గస్తీ ఏర్పాటు చేసారు.

అనారోగ్యంతో వృద్ధ దంపతులు ఆత్మహత్య

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు కోవూరు రోడ్ జనార్ధన కాలనీలో నివాసం ఉంటున్న వృద్ధ దంపతులు పువ్వాడి. పున్నయ్య, 82 సంవత్సరాలు, పువ్వాడి రోశమ్మ ఆదివారం ఈ రోజు ఉదయం తమ ఇంటిలో అనారోగ్య సమస్యల వలన పురుగు మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడినట్లు కందుకూరు ఎస్ఐ శివ నాగరాజుకు రాబడిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

రైతులకు అందుబాటులో ట్రాన్స్ ఫార్మర్ రిపేరు షెడ్

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్ర - పొదలకూరు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల రిపేర్ షెడ్ పొదలకూరులోనే అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. పొదలకూరులో ట్రాన్స్ఫార్మర్ల రిపేర్ షెడ్డును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నెల్లూరు, గూడూరులకు ట్రాన్స్ ఫార్మర్లు తీసుకెళ్లి రిపేరు చేయించుకుని తీసుకురావడం చాలా క్లిష్టంగా ఉండేదన్నారు. ఇప్పుడు ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో రైతులకు అందుబాటుగా పొదలకూరులోనే రిపేర్ షెడ్ అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. కలువాయి, మనుబోలు, రాపూరు, సైదాపురం, పొదలకూరు మండలాలకు సంబంధించి ఈ షెడ్ చాలా అనుకూలంగా మారుతుందన్నారు. ఈ షెడ్లో నెలకు 100కు పైగా ట్రాన్స్ ఫార్మర్లు రిపేరు చేసే సౌకర్యం ఉందన్నారు. బీటీటీ విధానంలో కాంట్రాక్టర్ నిర్వహించే ఈ షెడ్డును ఐదేళ్ల తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారని చెప్పారు. పొదలకూరుపై తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అన్ని విధాలుగా పొదలకూరు కూడలిగా అభివృద్ధి చెందుతోందన్నారు. రెండు మూడు నెలల్లో త్రీఫేజ్ లైన్లుగా మార్చే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. త్రీఫేజ్ కరెంట్ తో రైతులు, ప్రజలకు లోఓల్టేజీ కష్టాలు తీరిపోయి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న కాకాణి

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు గ్రామ వైకాపానేత ముంగర రవీంద్ర రెడ్డి కుమార్ రెడ్డి వివాహం ఆదివారం గూడూరులోని పి వి ఆర్ కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, సాయి మోహన్ రెడ్డి, కిషోర్ నాయుడు, బొమ్మిరెడ్డి మధు రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, కిషోర్ నాయుడు, చలగల దయాకర్,చల్లా అంకయ్య,చల్లా రవింద్ర, నవకోటి ,తుపాకుల గిరి, మహేంద్ర వర్మ, తదితరులు పాల్గొని వధువు వరులను ఆశీర్వదించారు.

రక్తదాన శిబిరంకు విశేష స్పందన:సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మనుబోలు పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం మనుబోలు సిఆర్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతిలో మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. పోలీసులతో పాటు తమ టిడిపి నేతలు తమ సొంత కార్యక్రమంలో భావించి సుమారు 300 మంది యువత దాన చేయడం అభినందనీయం అన్నారు. నెల్లూరు డిఎస్పి శ్రీనివాసరావు, పొదలకూరు సిఐ శివరామకృష్ణారెడ్డి, వెంకటాచలం సిఐ సుబ్బారావు, నాయకులు: ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, కాంట్రాక్టర్ బొమ్మి సురేంద్ర, పచ్చిపాల రామిరెడ్డి, సానే వెంకట రమణయ్య, వెందోటి భాస్కర్ రెడ్డి, చేరెడ్డి పద్మనాభ రెడ్డి, శివుడు రాజా, చల్లగిరి ప్రసాద్, తిక్కవరపు వెంకు రెడ్డి, శ్రీధర్ రెడ్డి ,అమీర్ భాష, కోదండరామిరెడ్డి, ధనంజ రెడ్డి, బద్దెవోలు మాజీ ఉపసర్పంచ్ తిన్నెలపూడి మధుసూదన్, వెంట్రపాటి మహేంద్ర, పొట్లేళ్ల ప్రసాద్, రామకృష్ణయ్య ,దగ్గోలు రామిరెడ్డి ,శివుడు రాజా గౌడ్, మధు, చైతన్య రెడ్డి,పార్థిశ్వర్ రెడ్డి, రాజోలు పాడు సుమన్, మాచిరెడ్డి టీం, జనసేన నాయకులు ప్రసాద్, మహేష్, జాకీర్, పోలీసు సిబ్బంది:తిరుపాల్, విశ్వనాథ్, వెంకటేశ్వర్లు, రాజారావు, రబ్బాని, శివ, మస్తాన్ ,సురేష్, రమేష్, మాధవరావు, పెద్ద ఎత్తున యువత పాల్గొని రక్తదానం చేశారు. మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

విశాలాంధ్ర- లింగసముద్రం: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ మరియు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఈరోజు లింగసముద్రం మండలంలోని అంగిరేకులపాడు గ్రామ పంచాయితీ లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లం అంజయ్య, అల్లం సుబ్బారావు, ముప్పరాజు నాగేశ్వరావు, అల్లం మహేష్, అల్లం వెంకటేశ్వర్లు, కుంభగిరి వెంకటేశ్వర్లు, శ్రీను, సింగయ్య, నర్రా సురేష్, నర్రా రాణి, దగ్గుమాటి చిన్నయ్య, మితికల్లా మాలకొండయ్య, దామా వెంకటనరసింహ, చీమల శ్రీను, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, డబ్బుగొట్టు కాలేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యడం జరిగింది.

వైసిపి మండల మహిళా అధ్యక్షురాలుగా వంకదారి కామేశ్వరి

విశాలాంధ్ర- వలేటివారి పాలెం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వలేటివారిపాలెం మండల మహిళా అధ్యక్షురాలుగా చుండి అయ్యవారిపల్లి పంచాయతీ మాలకొండ గ్రామానికి చెందిన వంకదారి కామేశ్వరి నియమితులయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన దగ్గర నుండి పార్టీ కోసం కష్టపడుతున్న కామేశ్వరికి ఈ పదవి దక్కడం అభినందనీయమని పార్టీ జిల్లా, గ్రామ మండల నాయకులు అభిప్రాయపడుతున్నారు. మండల మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు ఆమె రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలవైసీపీఅధ్యక్షులు అనుమోలు అనుమోలు లక్ష్మీనరసింహం, జిల్లారైతువింగ్ వైస్ ప్రెసిడెంట్ కట్టా హనుమంతురావు, నాయకులు ఇరుపని అంజయ్య, చింతలపూడి రవీంద్ర, గుత్తా గోపి,పొట్లేళ్ల క్రిష్టయ్య,పొట్లేళ్ల అంజయ్య తదితరనాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

కాలనీకి రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తాం :సోమిరెడ్డి

విశాలాంధ్ర- మనుబోలు : మనుబోలులో గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరుతో ఏర్పాటుచేసిన గృహాలకు సరైన రోడ్డు మార్గం లేక పలు అవస్థలకు గురవుతున్నారు. ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు సరైన రోడ్డు వసతి లేకపోవడంతో చుట్టుపక్కన పొలాల గుండా గ్రామంలోకి వస్తున్నారు. వర్షాకాలం ఈ కాలనీకి రోడ్డు లేకపోవడంతో గ్యాస్, తాగు నీటి అందించే ఆటోలు రావు.. అత్యవసరంగా వైద్య సహాయం అవసమైతే అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదు.గతంలో ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సరైన ఫలితం లేదు. ఈ కాలనీలో ఎక్కువ శాతం గిరిజనులు, ఎస్సీ కులాల కు చెందిన ప్రజలు నివాసం ఉంటున్నారు. ఈ సమస్యపై ఆదివారం కాలనీకి చెందిన గిరిజనులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి అర్జీ ఇచ్చి తమ గోడు వెల్లబోసుకున్నారు. సమస్యను తెలుసుకున్న శాసన సభ్యులు స్థానిక నాయకులతో చర్చించి విషయం తెలుసుకుని వెంటనే ఆ కాలనీ కి రోడ్డు మార్గం ఏర్పాటు చేసేందుకు అధికారులతో మాట్లాడమని ఆదేశించారు.

ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కావలి: నిన్నటి రోజున యాక్సిడెంట్ కు గురై మొత్తం కూడా ఇరిగిపోయి అతని కాల్ కట్ చేయాలని చెప్పి డాక్టర్లు చెప్పడంతో ఏం చేయాలో తెలియక దళిత గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ అయిన దేవరకొండ సుధీర్ బాబు దగ్గరికి వచ్చి సహాయం చేయమని అడగగా వెంటనే స్పందించి పిల్లోడు కోసం చికిత్స చేయించుకోసం 25 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘాల జేఏసీ ఫౌండర్ పాలకీర్తి రవి రాష్ట్ర ఉపాధ్యక్షులు సముద్రాల దావీదు రాష్ట్ర మహి ళా అధ్యక్షురాలు సల్ల మాధవి ఏఎస్పేట మండల అధ్యక్షులు రవి రఫీ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు కృషి

విశాలాంధ్ర- నెల్లూరు : ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి వరికుంటపాడు మండల ఎంపీడీవోకి విరువూరు గ్రామ ఉపసర్పంచ్ పాలగొల్లు భాస్కర్ రెడ్డికి జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్‌కి గడ్డం తిరుపతి రెడ్డి ఏ టీచర్ మాలెం రవికుమార్ రెడ్డి గడ్డం వెంగల్ రెడ్డి మాలెం హజరత్ రెడ్డి దొనపాటి చంద్రారెడ్డి మాలెం రామ్మోహన్ రెడ్డి మారారెడ్డి హరీష్ రెడ్డి గడ్డం హనుమారెడ్డి గుడిమెట్ల రసూల్ జానాపురం రత్తయ్య పఠాన్ గౌసున్నిసాకు మరియు స్థానిక గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు

మంచినీటి సరఫరా చేయాలి

విశాలాంధ్ర-లింగసముద్రం: నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలంలోని రాళ్లపాడు-రోళ్ళాపాడు సమగ్రత రక్షిత మంచినీటి పథకమునకు సంబంధించి ఫిల్టర్ బెడ్స్ మరియు ప్లాంట్ మరమ్మతులు చేయుటకు వారం రోజులు తాత్కాలికముగా నిలుపుదల చేస్తున్నామని తెలిపారు. మండలాలలోని ప్రజలుకు తాగునీటి సరఫరా లో ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

రక్తదానం చేయడం సంతోషంగా ఉంది

విశాలాంధ్ర -ముత్తుకూరు: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో తాము రక్తదానం చేయడం సంతోషంగా ఉందని టిడిపి పిడత పోలూరు పంచాయతీ నాయకులు దండు శ్రీనివాసులు తెలిపారు. ఎస్సై ప్రసాద్ రెడ్డి, కృష్ణపట్నం ఎస్ఐ శ్రీనివాసులరెడ్డిలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ఆసక్తి గలవారు యువకులైన వారు రక్తదానం చేయవచ్చని తమకు సమాచారం ఇవ్వడంతో తమ గ్రామానికి చెందిన యువతను తీసుకుని వచ్చి రక్తదానం చేశారు. రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన పోలీసులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

విఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలోని కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో నియోజకవర్గంలోని వెలుగు విఓఏల జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి కోడె రమణయ్య మాట్లాడుతూ విఓఏ పొదుపు సంఘాల మహిళలకు ప్రభుత్వానికి వారిదిగా పనిచేస్తున్నారని తెలిపారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కీలక భూమిక పోషిస్తారని అన్నారు చాలీచాలని వేతనాలతో పనిచేసున్నారని అన్నారు వారి శ్రమకు తగ్గ వేతనం అందించడంలో ప్రభుత్వం చొరచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు కార్యదర్శులు గడ్డం నాగేశ్వరరావు షేక్ నాయక్ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎం కామాక్షమ్మ వి ఓ నాయకులు చంటి ప్రశాంతి విజయ్ సరస్వతి స్వప్న సుభాషిని కస్తూరి విజయ ఆమని దాక్షాయిని తులసి పాల్గొన్నారు

పేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర-కావలి: డి.ఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్ లోని తమ కార్యాలయంలో డి.ఆర్ పేరు మీద 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే 10కేజీలు బియ్యం, వంటింటి సరుకులు,రొక్కం 60 రూపాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రతిమ మాట్లాడుతూ విశ్వోదయ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు దొడ్ల రామచంద్రారెడ్డి (డి ఆర్) గొప్ప మానవతావాది అని,విద్యాదాత అని వారు సమాజానికి చేసిన సేవలు అమూల్యమని, డి.ఆర్ మార్గంలో కళాశాలలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వినయకుమార్ రెడ్డి, విద్యాధర కుమార్ రెడ్డిలకు అభినందనలు తెల్పారు. సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి అధ్యక్షత వహించిన ఈకార్యక్రమంలో సేవాసమితి సభ్యులు నల్లూరు రామకృష్ణ ,సతీష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమర వీరులకు నివాళులర్పించిన ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సమాజ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘన నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్నిపురస్కరించుకొని కోవూరు పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని శాంతి భద్రతల రక్షణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తంతో ముగ్గురి ప్రాణాలను రక్షించగలమనే సత్యాన్ని మనందరం గుర్తుంచుకోవాలన్నారు.? రక్తదానం చేసేందుకు కోవూరు నియోజకవర్గవ్యాప్తంగా ముందుకు వచ్చినయువతను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, కోవూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం సర్కిల్ సిఐ లు సుధాకర్ రెడ్డి, సురేంద్రబాబు, శ్రీనివాసులు రెడ్డితో పాటు కోవూరు నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్ల సిబ్బంది పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలికంగా రద్దు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఈ నెల 27న (సోమవారం) జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మోంతా తుఫాన్ కారణంగా సోమవారం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశమున్నందున ప్రజల నుండి వినతులను స్వీకరించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని తాత్కాలిక రద్దు చేశామన్నారు.కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

మండలంలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-జలదంకి: ఎస్పీ ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం జలదంకి మండలంలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో వాగులు వంకలు పొంగి ప్రవహించి, చామదల సమీపంలోని నేరెళ్ల వాగులో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. ఆదివారం రాత్రి నుంచి మంతా తుఫాన్ ప్రభావం జిల్లాపై ఉంటుందనే నేపథ్యంలో కలెక్టర్ జలదంకి మండలంలోని పలు వాగు కల్వర్టులను పరిశీలించారు. చామదల నేరెళ్ల వాగు కల్వర్టు పరిశీలనలో ఆ గ్రామ నాయకులు మునగాల తిరుమలరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, గ్రామస్తులు కలెక్టర్ ను కలిసి నేరెళ్ల వాగుపై బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.కమ్మవారిపాలెం, గోపన్నపాలెం, సోమవరప్పాడు తదితర గ్రామాల పరిధిలో ఉన్న వాగు కల్వర్టులను పరిశీలించి, రెవిన్యూ, ఆర్ అండ్ బి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, జలదంకి తాసిల్దార్ ప్రమీల, ఎంపీడీవో బ్రహ్మయ్య, సొసైటీ చైర్మన్ కరియావుల అప్పలనాయుడు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విక్రమ సింహపురి వర్సిటీలో విజిలెన్స్ అవగాహన వారోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ యూనిట్, మై భారత్ సంయుక్త ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవం విశ్వవిద్యాలయం కళాశాల పరిధిలోనిర్వహించారు. "విజిలెన్స్: మన ఉమ్మడి బాధ్యత" అనే తాత్విక అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యువక శాఖ అధికారి ఏ. మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ, అవినీతి నివారణకు సరిపడిన నిబంధనలు మాత్రమే కాదు, పౌరుల నైతిక విలువలు కూడా అవసరమన్నారు. అవగాహనతో కూడిన పౌరుడే నిజమైన బాధ్యత గల పౌరుడని అన్నారు. అనంతరం విద్యార్థులుఅధ్యాపకులు ప్రతిజ్ఞచేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసిన మండల మాజీ కన్వీనర్



విశాలాంధ్ర-లింగసముద్రం: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని లింగసముద్రం మండల మాజీ కన్వీనర్ వేముల గోపాలరావు మరియు లింగసముద్రం మాజీ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరావు రిటైర్డ్ టీచర్ కందె మాలకొండయ్య మరియు జీ బాల నారాయణ వెన్నపూస సురేష్ ఎంపీని మర్యాదపూర్వకంగా కలవడం అయినది.

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు చర్యలు:ట్రాన్స్‌కో సిఈవో

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు జిల్లాలో మొంథా తుఫాన్‌కు సంబంధించిన హెచ్చరికల నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ కే. ఆదిశేషయ్య, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుఫాను ప్రభావాన్ని తగ్గించే చర్యలు, విద్యుత్ సరఫరా నిరంతరతను కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితులలో త్వరిత చర్యలపై సమీక్ష చేపటారు. కే.ఆదిశేషయ్య మాట్లాడుతూ తుఫాను ప్రభావం కారణంగా ఎటువంటి విపత్తు వచ్చినా విద్యుత్ సరఫరా వ్యవస్థపై ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జిల్లా స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు అన్ని సిబ్బంది అలర్ట్‌గా ఉన్నారు" అని తెలిపారు.ప్రతి డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయబడినవి.విద్యుత్ భవన్, నెల్లూరు లో ప్రధాన కంట్రోల్ ఏర్పాటు చేసివున్నది. డ్రిల్లింగ్ మెషిన్లు, జనరేటర్లు, ట్రాన్స్ఫార్మర్లు (త్రీ ఫేజ్ మరియు సింగిల్ ఫేజ్) అవసరమైనంతమేర సిద్ధంగా ఉంచబడ్డాయి.విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం 55 స్నేక్ ర్ యంయంకండక్టర్లు ఇతర అవసరమైన మెటీరియల్ స్టాక్ అందుబాటులో ఉంచబడింది.అదనంగా, ఫీల్డ్‌లో ఉన్న సిబ్బంది అధికారులు తుఫాను పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ బి. జగదీష్, సూపరింటెండెంట్ కే. రాఘవేంద్రం, నోడల్ ఆఫీసర్ బాలచంద్ర, నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.కే. ఆదిశేషయ్య ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తుఫాను సమయంలో విద్యుత్ లైన్లకు దగ్గరగా వెళ్లరాదు. ప్రజల సహకారంతో తుఫాను ప్రభావాన్ని తగ్గించగలమని ఆయన తెలిపారు.

కొట్టుకుపోయిన ఘాట్ రోడ్

విశాలాంధ్ర- నెల్లూరు : గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉదయగిరి బండగనిపల్లి ఘాట్ రోడ్ పోతకు గుర్రె కొట్టుకుపోయింది ఈ రహదారి వెంట కొండ కింది పల్లెల వారు రాకపోకలు సాగిస్తుంటారు రోడ్డు కొట్టుకపోవడంతో రాకపోకలు నిలిచి పోవడంతో పాటు ప్రమాదాల పారిన పడుతున్నారు అత్యవసర సేవలు కూడా వినియోగించుకోలేక పోతున్నామని వాపోయారు ద్విచక్ర వాహనం దారులు ప్రమాదాలకు గురి అవుతున్నామని వాపోయారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు నిర్మించి ఈ గ్రామాలకు రాకపోకలు పునర్దించాలని కోరుతున్నారు

ప్రమాద స్థితిలో విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర-నెల్లూరు : అనంతసాగరం మండలం ముస్తపురం పంచాయతీ పరిధిలో మెయిన్ రోడ్ ప్రక్కనే సర్వీస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభం పూర్తిగా పగుళ్లు ఇచ్చి కూలేందుకు సిద్ధంగా ఉన్నది. ఎడతెరపలేని వర్షాల కారణంగా విద్యుత్ స్తంభం విరిగి ఎక్కడ పడిపోతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చిన్నపాటి గాలులు వచ్చిన స్తంభం ఊగిపోతుందని స్థానికులు ఆదివారం తెలిపారు. పలు మార్లు విద్యుత్ సిబ్బందితో మొరపెట్టుకున్న చలనం రాకపోగా విద్యుత్తు సిబ్బంది మీ సొంత ఖర్చులతో స్తంభం కనెక్షన్ ఏర్పాటు చేసుకో మనడం విడ్డూరమని ప్రజలు వాపోతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎలాంటి ప్రాణనష్టం జరగక ముందే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ స్తంభం సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

పోర్టులో కొనసాగుతున్న ప్రమాద హెచ్చరిక

విశాలాంధ్ర-ముత్తుకూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండం గా మారి, ప్రస్తుతం మొంథా తుఫాన్ గా మారడంతో రాష్ట్రంలోని తీర ప్రాంత జిల్లాలో భారీ వర్షాలు ఈదురుగాలించే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. మత్స్యకారులు సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున వేటకు వెళ్లరాదని ముందస్తు చర్యగా ఒకటవ నంబర్ ప్రమాద హెచ్చరికను కృష్ణపట్నం పోర్టులో వేయడం జరిగిందని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. ఈనెల 27 28 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి మండల స్థాయి అధికారులకు ఆదేశాలు అందడం జరిగింది.

రాళ్లపాడు ప్రాజెక్టు ను పరిశీలించిన డిఎస్పీ

విశాలాంధ్ర-లింగసముద్రం : లింగసముద్రం మండలంలో రాళ్లపాడు ప్రాజెక్టు కు వాయు గండ ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కందుకూరు డి.ఎస్.పి తెలిపారు. తుపాను హెచ్చరిక ల నేపథ్యంలో రాళ్ళపాడు ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమయ్యారు.ఇటీవల కురిసిన వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్టు దాదాపుగా నిండింది ఇన్ ఫ్లో భారీగా వస్తున్నందన్న అంచనాతో ముందస్తు చర్యగా రాత్రి 1.30 గంటలకు 1 స్పిల్ వె క్రస్ట్ గేటు ఎత్తి 1050 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు. దిగువ గ్రామాలు అన్ని కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విస్తరంగా కురుస్తున్నా వర్షాల నేపథ్యంలో రైతులు అన్నదాతలు లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితిలో అధికారులకు సమాచారం ఇవ్వాలని అని సూచించారు కొద్దిసేపటి క్రితం డి.ఎస్.పి రాళ్లపాడు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టులోకి వచ్చే వరద నీటి అంచనా వివరాలను అధికారులును అడిగి తెలుసుకున్నారు. మరో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ నాలుగు రోజులపాటు ప్రయాణాలు గానీ,ఏమైనా ఇతర పనులు గాని ఉంటే వాయిదా వేసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నప్పుడు సమాచారం తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

గిరిజనుల సంక్షేమం సోమిరెడ్డి ధ్యేయం

విశాలాంధ్ర-ముత్తుకూరు: గిరిజనుల సంక్షేమమే సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి టిడిపి తిరుపతి పార్లమెంటు గౌరవ అధ్యక్షులు, జిల్లా బ్రాహ్మణ సంఘం సభ్యులు కొత్తపల్లి రమేష్ కుమార్ తెలిపారు. ఆదివారం మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ, కృష్ణపట్నం కెనాల్ పై ఉన్న సుమారు 50 కుటుంబాల గిరిజనులకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇచ్చిన దుప్పట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తు న్నారు అన్న. అత్యంత దిగువ స్థాయిన అన్ని రంగాల్లో వెనుకబడిన వారు గిరిజనులని వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతోనే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గిరిజనులకు తన సొంత నిధులతో ఈ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవం సాగునీటి సంఘం అధ్యక్షులు ఆలూరు విష్ణువర్ధన్ రావు, స్థానిక టిడిపి నాయకులు శ్రీనివాసులు, దయాకర్, వెంకట రమణయ్య, ప్రసాద్, మధుసూదన్ రావు పాల్గొన్నారు.